ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 23.08.2024 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో అంతరిక్ష రంగంలోనే కాకుండా దేశ సామాజిక, ఆర్థికాభివృద్ధిలో సైతం ముఖ్యమైన భూమిక పోషించిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
2. రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు దారులందరికీ జనవరి నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు.
3. రాష్ట్రంలో ఓటర్ల జాబితా సవరణ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి తెలిపారు.
4. రాష్ట్ర హైకోర్టు నిన్న ఒక్క రోజే రికార్డు స్థాయిలో 185 పిటిషన్లను పరిష్కరించి తన పరిష్కరించింది.

CPI D RAJA

కోల్‌కతాలో మహిళా వైద్యురాలిపై జరిగిన అత్యాచార ఘటనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోది మౌనం వీడాలని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ డి.రాజా డిమాండ్ చేశారు. తమ రక్షణ కోసం జాతీయ స్థాయిలో చట్టం తీసుకురావాలని డాక్టర్లు కోరుతుంటే కేంద్రం పట్టించుకోవట్లేదని ఆయన విమర్శించారు. హనుమ కొండ జిల్లా నక్కల గుట్టలో నిన్నటి నుంచి 3 రోజుల పాటు జరిగే సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను ఆయన ప్రారంభించారు. రిజర్వేషన్లను ఎత్తేసేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని రాజా ఆరోపించారు.

DESK

UTTAM KUMAR REDDY ON SANNA BIYYAM

రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు దారులందరికీ జనవరి నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. ఆయన నిన్న సచివాలయంలో జరిగిన పౌరసరఫరాల శాఖ విజిలెన్స్ కమిటీ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి పాల్గొన్నారు. రేషన్ దుకాణాలకు సన్న బియ్యం సరఫరా, గోధుమల పంపిణీ, రేషన్ డీలర్ల ఖాళీల భర్తీ, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ పథకంపై మంత్రులు సమీక్షించారు. రేషన్ దుకాణాల్లో అక్రమాలు జరిగినా, పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టించినా వారి డీలర్‌షిప్ రద్దుచేస్తామని ఉత్తమ కుమార్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లోనూ రాయితీపై గోధుమలను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

DESK

VOTERS LIST

రాష్ట్రంలో ఓటర్ల జాబితా సవరణ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తయ్యే వారంతా ఓటర్లుగా తమ పేరు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఇంటింటి సర్వే, జాబితాలో సక్రమంగా లేని ఓటర్ల ఫొటోల మార్పు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ తదితర ప్రక్రియలను బీఎల్‌వోలు అక్టోబరు 10 వరకు నిర్వహిస్తారని ఆయన

ఒక ప్రకటనలో వివరించారు. ఓటర్లుగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలతో కలిపి అక్టోబర్ 29న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటిస్తామని ఆయన అన్నారు. ఆ ఓటర్ల జాబితా లో మార్పులు, చేర్పులు, అభ్యంతరాలను నవంబరు 28 వరకు స్వీకరించి వాటిని సరిచేసి డిసెంబరు 24 వరకు పరిష్కరిస్తామని తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 1కి తుది ఓటర్ల జాబితాను రూపొందించి పరిశీలన చేపడతారని సుదర్శన్ రెడ్డి అన్నారు. నూతన ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పుల కోసం https://voters.eci.gov.in వెబ్‌సైట్‌లో ఆయా దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు.

DESK

REVANTH ON RUNA MAFEE

రుణమాఫీ కోసం రైతులు ధర్నాలు చేయాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు సూచించారు. బీఆర్ఎస్ నాయకుల ప్రలోభాలకు లోను కావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. రుణమాఫీ కాని రైతులు అధికారులను కలిసి సమస్య పరిష్కరించుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

DESK

VENKAIAH NAIDU TANGUTURI JAYANTHI

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ధైర్య సహాసాలు, నీతి, నిజాయితీ తెలుగు పౌరుషానికి నిలువెత్తు నిదర్శనం అని మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు అన్నారు. ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు టంగుటూరి ప్రకాశం పంతులు 153 వ జయంతి సందర్భంగా శాసన సభ వద్ద ఉన్న టంగుటూరి విగ్రహానికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, పార్లమెంట్ మాజీ సభ్యులు కేవీపీ రామచంద్ర రావు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ... బ్రిటిష్ తుపాకులకు గుండెను ఎదురొడ్డిన.. స్వాతంత్ర్య సమర యోధుడు టంగుటూరి అని ఆయన ధైర్య సాహసాలను కొనియాడారు. ముఖ్యమంత్రిగా ఆయన సేవలు చిరస్మరణీయుమని..... నేటి యువత ప్రకాశం పంతులుని ఆదర్శంగా తీసుకోవాలి అని పిలుపునిచ్చారు. కేవీపీరామచంద్రరావు మాట్లాడుతూ.. మహా దాత టంగుటూరి ప్రకాశం

పంతులు అని కొనియాడారు. మాజీ బీజేపీ ఎంఎల్సీ ఎన్ రామంచంద్ర రావు, ప్రకాశం పంతులు మనవళ్లు శ్రీరామ్.....ప్రకాష్ తో పాలు, ఛైర్మన్ మోహన్ రావు, ఇరత సభ్యులు పాల్గొన్నారు.

PTC HYD

DAY NATIONAL SPACE DAY

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో అంతరిక్ష రంగంలోనే కాకుండా దేశ సామాజిక, ఆర్థికాభివృద్ధిలో కూడా ముఖ్య భూమిక పోషించిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. కొత్త ఢిల్లీలో ఈరోజు జరిగిన మొట్టమొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవంలో ప్రసంగిస్తూ... అంతరిక్ష పరిశోధన మానవుల సామర్థ్యాన్ని పెంచి ఊహలను వాస్తవంలో చూపిందని, విశ్వ రహస్యాలను ఆవిష్కరించిందని రాష్ట్రపతి వివరించారు. కేంద్ర అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ... అంతరిక్ష రంగంలో గత కాలపు శృంఖలాలను నరేంద్రమోదీ ప్రభుత్వం తెంచివేసిందని తెలిపారు. ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ... ఈసారి దేశం అన్ని మూలల్లో జాతీయ అంతరిక్ష దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సందర్భంగా ఇస్రో రోబొటిక్ ఛాలెంజ్, భారతీయ అంతరిక్ష హ్యాకథాన్ విజేతలకు బహుమతులు అందజేశారు.

NSD

ADD SRD NATIONAL SPACE DAY

సంగారెడ్డిలోని హైదరాబాద్ ఐఐటీలో ఈరోజు జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన ప్రదర్శన లు, విద్యార్థుల పోస్టర్ ప్రదర్శన, సోలార్, స్కై పరిశోధనలపై క్విజ్, ఖగోళ శాస్త్రం పై విస్తృత చర్చా కార్యక్రమం జరగనుంది.

PTC SANGAREDDY

KMM CPM WHITE RATION CARDS

ప్రభుత్వం నిబంధనలు లేకుండా రుణమాఫీ అమలుచేయాలని....తెల్లరేషన్ కార్డు నిబంధనను ఎత్తివేయాలని సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు , పై. విక్రమ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు ఖమ్మంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు

మాట్లాడుతూ రైతు రుణమాఫీ రాజకీయరంగు పులుముకుందని....... అధికారపక్షం, ప్రతిపక్షాల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లుగా మారిందని అన్నారు.

PTC KMM

HIGH COURT CASES

హైకోర్టు రాష్ట్ర న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిన్న ఒక్క రోజే 185 పిటిషన్లను పరిష్కరించి ప్రత్యేకత చాటింది. ఇందులో రిజిస్ట్రేషన్ వివాదాలతోపాటు రెవెన్యూ పరిపాలనా వ్యవహారాలకు సంబంధించిన పిటిషన్లే ఎక్కువగా ఉన్నాయి. హైకోర్టులో సుమారు 2 లక్షల 43 వేల కేసులు పెండింగులో ఉన్నాయి. వాటిలో 30 ఏళ్లకు పైబడిన కేసులే 2 వేలకు మించి ఉన్నాయి. 10 ఏళ్లకు పైబడిన పాత కేసులను పరిష్కరించాలన్న లక్ష్యంతో హైకోర్టు తుది విచారణ ప్రక్రియ చేపడుతోంది.

DESK

JOOPALLI ON DRUGS

తెలంగాణాను మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, మాదక ద్రవ్యాల చలామణిని అడ్డుకుందామని ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆయన నిన్న హైదరాబాద్ లో ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో చేపట్టిన డ్రగ్స్ను నిర్మూలిద్దాం-సమాజాన్ని మేలుకొలుపుదాం అనే కళాయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. సెప్టెంబర్ 21 వరకు హైదరాబాద్తో పాటు నగర శివారులోని హై స్కూల్స్, జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కాలేజీల్లో కళా ప్రదర్శన ద్వారా డ్రగ్స్ గురించి, దాని వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించనున్నట్లు నిర్వహకులు వివరించారు.

DESK

RJ SRCL SP GANZA

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గంజాయి నిర్మూలనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్,నార్కోటిక్ జాగిలాలతో తనిఖీలు నిర్వహిస్తూనే, గంజాయి వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. గంజాయి విక్రయం, సాగు, రవాణా, తాగిన వారి వివ రాలను పోలీసులకు తెలియజేయాలని ఆయన సూచించారు. PTC RJ SRCL

DRUGS BAN

ఆరోగ్యానికి హాని చేసే 156 ఫిక్స్డ్ డోస్ కాంబినేషన్ మందులను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. జ్వరం, హైపర్ టెన్షన్ వంటి జబ్బుల చికిత్సల్లో వాడే యాంటీబయోటిక్స్, పెయిన్ కిల్లర్లు, మల్టీ విటమిన్స్ ఇందులో ఉన్నాయి. ఈ మందులను వాడితే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ప్రభుత్వం పేర్కొంది. ఈ 156 ఎఫ్‌డీసీ మందుల తయారీని, అమ్మకాన్ని, పంపిణీని నిషేధిస్తూ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. నిపుణుల కమిటీ సిఫార్సుతో ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొంది.

DESK

ASFBD DEVELOPMENT WORKS

ఆసిఫాబాద్ జిల్లాలో సి.ఎస్.ఆర్. నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని ఈ.సి.ఐ.ఎల్. హైదరాబాద్ ప్రతినిధి ఆర్. రమేష్ అన్నారు. జిల్లాలో సి.ఎస్.ఆర్. నిధులతో కొనసాగుతున్న పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి లతో కలిసి ఆయన పరిశీలించారు.

PTC ASFBD

TML BRAHMOTSAVALU

తిరుమల శ్రీ వెంకటే శ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా అక్టోబర్ 3 నుంచి 13 వ తేదీ వరకు శ్రీవారి ఆర్జిత సేవలు, బ్రేక్ దర్శనాలు, వివిధ రకాల ప్రత్యేక దర్శనాలను రద్దు చేస్తున్నట్టు టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది. అక్టోబర్ 3వ తేదీన అంకురార్పణ నుంచి 12వ తేదీ వరకు వయోవృద్ధులు, దివ్యాంగులు, ఏడాదిలోపు చిన్నపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలను కూడా రద్దు చేస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

DESK

PALVONCHA WATER BANDH

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లోని కరకవాగులోని ఫిల్టర్ బెడ్ రిపేర్ల కారణంగా మున్సిపాలిటీలో రెండు రోజులపాటు తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డాకూ నాయక్ తెలిపారు.

DESK